## సబ్బండ వర్గాల అభివృద్ధే
# సీఎం కేసీఆర్ ధ్యేయం..

### ఎమ్మెల్యే అరూరి రమేశ్

హసన్‌పర్తి, అక్టోబర్ 2: సబ్బండ వర్గాల అభివృద్ధే సీఎం కేసీఆర్ ధ్యేయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. హసన్‌పర్తిలోని కల్వరి ప్రార్థన మందిరంలో మండల పాస్టర్ల సమావేశం సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రమేశ్ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని మతాలకు సమప్రాధాన్యత కల్పిస్తూ అన్ని మతాల పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వం, ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. క్రిస్మస్ వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించమే కాకుండా పేద క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాస్టర్ దంపతులకు దుస్తులు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్ల సంఘం మండల చైర్మన్ ఏసన్న, పాస్టర్లు రత్నం, రవి, కిరణ్, బీఆర్ఎస్ 66డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్, మార్కెట్ డైరెక్టర్లు వీసం సురేందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, యూత్ అధ్యక్షుడు వల్లాల శ్రీకాంత్, నాయకులు పిట్టల కుమరస్వామి, ఇమ్మడి రాజేందర్, బోడ యుగేంధర్, కుమారస్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

## గృహలక్ష్మి ఇంటికి ముగ్గు..

పర్వతగిరి, అక్టోబర్2: మండలంలోని గోరుగుట్టతండా గ్రామం శివారు జగ్గుతండాలో గృహలక్ష్మీ పథకం కింద లబ్ధిదారు బానోత్ బుజ్జి శంకర్ ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఎంపీటీసీ భూక్యా భాస్కర్ చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు గూడు కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ గృహలక్ష్మీ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. దీంతో అనేక మందికి లబ్ధి కలుగుతుందని అన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అప్జల్, గోరుగుట్ట తండా సర్పంచ్ బానోత్ వెంకన్ననాయక్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దేవేందర్, రమేశ్‌నాయక్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

జగ్గుతండాలో గృహలక్ష్మి ఇంటికి ముగ్గు పోస్తున్న ఎంపీటీసీ భూక్యా భాస్కర్, సర్పంచ్ వెంకన్న నాయక్

ఐనవోలులో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న డీసీసీబీ చైర్మన్ మార్నేని

రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్‌ను అందిస్తున్న ఎంపీపీ సునీత, ఎంపీడీవో రామకృష్ణ

# మహనీయుల త్యాగాలను మరువద్దు

- మహాత్ముడి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి
- గాంధీజీ జయంతి వేడుకల్లో వక్తలు
- హసన్‌పర్తిలో 100 మంది యువకుల రక్తదానం

కరీమాబాద్, అక్టోబర్2: దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను మరువద్దని బెటాలియన్ కమాండెంట్ సింధుశర్మ అన్నారు. సోమవారం లాల్‌బహదూర్ శాస్త్రి, మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని మామునూరులోని బెటాలియన్‌లో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింధు శర్మ మాట్లాడుతూ మహనీయుల ఆశయాలకు అనుగుణంగా మనమంతా నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో బెటాలియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ కార్యాలయాల్లో..**

వర్ధన్నపేట: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జడ్పీటీసీ మార్గం భిక్షపతి, ఇతర ప్రముఖులు పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన గాంధీ జయంతి వేడుకల్లో మున్సిపల్ చైర్పర్సన్ ఆంగోతు అరుణ, వైస్‌చైర్మన్ ఎలేందర్‌రెడ్డి, కమిషనర్ జోనా, కౌన్సిలర్లు, ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

**ఎంపీడీవో కార్యాలయంలో రక్తదాన శిబిరం**

హసన్‌పర్తి: మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఆరోగ్య శాఖ, రెడ్‌క్రాస్ సొసైటీ సౌజన్యంతో హసన్‌పర్తిలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సునీత ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీఆర్‌డీవో శ్రీనివాస్‌కుమార్, డీఎంహెచ్‌వో సాంబశివరావు, అడిషనల్ డీఎంహెచ్‌వో మదన్‌మోహన్ హాజరయ్యారు. వివిధ గ్రామాల నుంచి 100 మంది యువకులు రక్తదానం చేశారు. అనంతరం వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ముందుగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో రవిబాబు, ఏపీవో విజయలక్ష్మి, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు, వైద్యాధికారులు వాణిశ్రీ, ప్రహసిద్ తదితరులు పాల్గొన్నారు.

### గాంధీజీని స్ఫూర్తిగా తీసుకోవాలి

ఐనవోలు: మహాత్మాగాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా కొండపర్తి, ఒంటిమామిడిపల్లి, గర్మిళపల్లి, పున్నేల్ తదితర గ్రామాల్లో, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విక్రమ్ కుమార్, పోలీసు స్టేషన్‌లో ఎస్సై నవీన్‌కుమార్, మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గాంధీజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్నేని మధుమతి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ సంపత్‌కుమార్, సొసైటీ వైస్ చైర్మన్లు చందర్ రావు, బాబు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఉప సర్పంచ్ సతీశ్, జిల్లా ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, మండల నాయకులు జోజిరెడ్డి, నాయకులు రాజిరెడ్డి, ఓంకార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న జమాల్‌పురం సర్పంచ్ పిడుగు రేణుకాసాయిలు

**జమాల్‌పురంలో..**

పర్వతగిరి: మండలంలోని జమాల్‌పురంలో గాంధీ విగ్రహానికి సర్పంచ్ పిడుగు రేణుకాసాయిలు పూలమాల వేసి నివాళులర్పించారు. పర్వతగిరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చింతపట్ల మాలతీ సోమేశ్వర్‌రావు గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వడ్లకొండలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజు నేతృత్వంలో గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

**ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో..**

కాశీబుగ్గ: నగరంలోని 3వ డివిజన్‌లోని పైడిపల్లిలో గల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో సహాయ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఆర్ ఉమారెడ్డి, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

వర్ధన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ

గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉమారెడ్డి

వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో కమాండెంట్ సింధు శర్మ

# పట్టణ పరిశుభ్రతను కాపాడాలి

- వర్ధన్నపేట మున్సిపల్ చైర్పర్సన్ అంగోత్ అరుణ

వర్ధన్నపేట, అక్టోబర్ 2: ప్రజల ఆరోగ్య రక్షణ, పట్టణ ప్రగతి కోసం విధిగా ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను కాపాడుకోవాలని వర్ధన్నపేట మున్సిపల్ చైర్పర్సన్ అంగోత్ అరుణ కోరారు. వర్ధన్నపేట పట్టణంలో సోమవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం వర్ధన్నపేటలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ అరుణ మాట్లాడుతూ వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యర్థాలను బయటకు వదలడం, చెత్తను రోడ్డుపై వేయడం చేయవద్దన్నారు. దీనివల్ల పట్టణం అపరిశుభ్రంగా తయారవుతుందని పేర్కొన్నారు. ప్రతి రోజూ మున్సిపాలిటీ చెత్త వాహనాన్ని కూడా నడిపిస్తున్నందున వ్యాపారులు, ప్రజలు విధిగా బండిలోనే చెత్తను వేయాలని సూచించారు. నిబంధనలను అతిక్రమిస్తే వ్యాపారులు, గృహస్తులపై కూడా చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎలేందర్‌రెడ్డి, కమిషనర్ జోనా, కౌన్సిలర్లు రాజమణి, రవీందర్, రామకృష్ణ, సుధీర్, సుజాత, సునీత, అంగన్‌వాడీలు, ఆయాలు, ఆశవర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో స్వచ్ఛతా ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్పర్సన్ అరుణ

**స్వచ్ఛతా హీ సేవాపై అవగాహన**

పర్వతగిరి: మండల కేంద్రంలోని చౌరస్తాలో సోమవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా రోడ్లను శుభ్రం చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో కార్యదర్శి రఘు నేతృత్వంలో ఈ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతపట్ల మాలతీ సోమేశ్వర్‌రావు, ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్దన్ గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్, వార్డు సభ్యులు నాగుల బాబు, అక్కల రేణుక, బొట్ల గౌరమ్మ, కుమార్, నర్సయ్య, బీఆర్ఎస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి బొట్ల శ్రీకాంత్, యూత్ నాయకులు చిన్న పెల్లి అజయ్, ఆశవర్కర్లు, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరిలో రోడ్డును శుభ్రం చేస్తున్న సర్పంచ్

**కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో..**

కరీమాబాద్: కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు, పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీటీసీ ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పీటీసీ సిబ్బంది, కేవీకే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న పీటీసీ ప్రిన్సిపాల్ పూజ, కేవీకే సిబ్బంది